


కొండల్ని తొలుచుకుంటూ వస్తున్నాడు నిండుచంద్రుడు. వెలుగుకీ చీకటికీ అందని సన్నటిపొర చుట్టూ అలుముకుంటూ వుంది. మెల్లిగా వెన్నెల రాజుకుంటూ వుంది. నిశ్శబ్దంగా వున్న అడవిని అప్పుడప్పుడు ఏదో జంతువు తన అరుపుతో ఉలిక్కిపడేలా చేస్తోంది.

# కొండమీద బంగళా

పెనిగిలపాటి రాహుల్

నాలుగు రోజుల నుంచి ఈ అడవిలోనే నా కాపురం. ఎప్పుడో బ్రిటిష్ వాళ్లు కట్టించిన చిన్న గెస్ట్‌హౌస్‌లో నేనూ, వెంకటేష్ వుంటున్నాం. అడవికి దగ్గరలో వున్న పల్లెలో వెంకటేష్ నివాసం. ఈ అడవంతా వాడికి తెలుసు. వాడి బతుకు ఇక్కడే. బహుశా చావు కూడా ఇక్కడేనేమో!

రెండు మూడు నెలలకోసారి నేను ఏదో ఒక అడవికి వెళ్లి వారం పదిరోజులు వుంటాను. లేదంటే నాకు వూపిరాడదు. నగరమొక పిచ్చాసుపత్రిలాగా కనిపిస్తుంది. అడవి ఒక చల్లని స్పర్శ. డబ్బున్నవాళ్లని



ప్రత్యేకంగా గౌరవించాలని అడవికి తెలియదు. అందరూ తన బిడ్డలే.

ఈ గెస్ట్‌హౌస్ బాగా ముసలిదైపోయింది. ఇటుకలన్నీ రాలిపోతున్నాయి. కాసిని వంటసామాన్లు, తిండి పదార్థాలు తెచ్చుకుని ఇక్కడ తిష్టవేశాం. నా దగ్గర ఒక తుపాకీ వుంది భయం పోగొట్టడానికి. వెంకటేష్‌కి అసలు భయమే తెలియదు.

దూరంగా కొండమీద ఒక బంగళా కనిపిస్తూ వుంది. ఇంతకుముందోసారి వచ్చినపుడు కూడా దాని గురించి వెంకటేష్‌ని అడిగాను. అతనెందుకో సమాధానం చెప్పలేదు. అతని కళ్లల్లో అయిష్టమైన భావం. వెంకటేష్ ఒప్పుకుంటే మా మకాంను ఆ బంగళాకే మార్చేయవచ్చు. కాని అతన్ని ఒప్పించడమెలా?

వెన్నెల్లో స్పష్టాస్పష్టంగా కనిపిస్తున్న కొండ మీద బంగళాని చూస్తూ నిలుచున్నాను. అడవిలో జంతువుల అరుపులు వుండుండి వినిపిస్తున్నాయి. అరుపుకి, అరుపుకి మధ్య వుండే నిశ్శబ్దపు గాఢతను భరించడం కష్టం. అదెంత భయంకరంగా వుంటుందంటే అనుభవిస్తే తప్ప తెలియదు.

ఎండిపోయిన కొమ్మల్ని పోగుచేసి ఆ మంటపై టీ కెటిల్ వుంచాడు వెంకటేష్. గాలికి చీలికలు పేలికలుగా మంట మండుతోంది.

''వెంకటేష్, ఆ బంగళా కథేంటో చెప్పు?'' అన్నాను యథాలాపంగా. మంట వెలుగులో వెంకటేష్ మొహం బంగారం రంగులో మెరుస్తూ వుంది. భయమే తెలియని వాడి కళ్లల్లో కూడా ఏదో బెరుకు.

''ఇప్పుడు అది అవసరమంటారా సార్, అసలే వెన్నెల రాత్రి కూడా...'' అన్నాడు మెల్లిగా

''వెన్నెల రాత్రయితే...''

''వెన్నెల కొన్ని శక్తులకి ప్రాణం పోస్తుంది' దృఢంగా చెప్పాడు.

నేను గట్టిగా నవ్వి ''భయపడుతున్నావా వెంకటేష్. నీక్కూడా దయ్యాలు భూతాల భయమున్నట్టుందే'' అన్నాను.

''అడవిలో బతికేవాడికి అన్ని నమ్మకాలుంటాయి సార్''

''ఇంతకీ ఆ బంగళా కథ చెప్పు!''


అయిష్టంగానే మొదలుపెట్టాడు.

''ఆ బంగళా ఒక జమిందారుది. అతను మహాక్రూరుడు. మనుషుల్ని చంపడం అతనికి సరదా. పులుల్నే కాదు, మనుషుల్ని కూడా వేటాడేవాడు. ఆ బంగళా దరిదాపుల్లోకి ఎవరూ వెళ్లేవాళ్లు కాదు. వెళితే తిరిగొచ్చేవాళ్లు కాదు.

తరువాత ఆ జమిందారు ఏమయ్యాడో ఎవరికీ తెలియదు. ఆ బంగళాలోంచి రకరకాల శబ్దాలు వినిపించేవి. బంగళా చుట్టూ ఏదో విచిత్రమైన ఆకారం తిరుగుతోందని అది కూడా వెన్నెల రాత్రి మాత్రమే కనబడుతూ వుందని చెప్పుకునేవాళ్లు'' సరసరమనిఏదో శబ్దం వినిపిస్తే వెంకటేష్ చెప్పడం ఆపాడు.

''భయపడకు. పొదలోకి కుందేలు దూరింది. ఇంతేనా కథ. ఇంకా వుందా'' అన్నాను తేలిగ్గా.

''అంతే సార్, దయచేసి ఆ బంగళా పరిసరాల్లోకి వెళ్లకండి'' ప్రాధేయపడుతున్నట్టుగా





# మాధురీ 'గాయబ్'!!!

గమనించి చూడండి. వెండితెరమీద ఒక వెలుగు వెలిగిన తారలంతా పెళ్లికాగానే వరుసగా ఎంతమంది కావాలనుకుంటే అంతమంది పిల్లల్నీ కనేసి ఆనక మళ్లీ సినిమాల్లోకి వచ్చేస్తున్నారు. వాణిశ్రీ దగ్గర్నుంచీ శ్రీదేవిదాకా అందరిదీ ఇదే సూత్రం. ఇప్పుడు మాధురీ వంతు. తను మళ్లీ కడుపుతోవుంది. లీల సినిమా తీసిన సోమ్‌నాథ్ సేన్ తన కొత్త సినిమాలో అమితాబ్, మాధురీలను జంటగా వేయించాలని ముచ్చటపడ్డాడు. కానీ మాధురీ మళ్లీ 2006దాకా ఇండియా వచ్చే అవకాశాలు లేవని సెక్రటరీ రాకేష్‌నాథ్ చెబుతున్నాడు. మామూలుగా కూడా మాధురీ ఇప్పుడు సినిమాలకు చాలాచాలా ఎక్కువ పారితోషికం అడుగుతోంది. తగ్గించమంటే నై,నై అంటోంది. నేనే వారి కోడలు కదా...

---

అన్నాడు వెంకటేష్. ఆ కథను అంతకుమించి చెప్పడం వెంకటేష్‌కి ఇష్టం లేనట్టుంది.

''ఈరోజు వెన్నెల రాత్రి, చాలా బావుంది. ఆ బంగళా దగ్గర నుంచి చూస్తే ఇంకా బావుంటుంది. నేను వెళుతున్నాను. నువ్వు రావాలనుకుంటే రా!'' అని తుపాకీ తీసుకున్నాను.

నా మాటలు విన్న వెంకటేష్ మొహం పాలిపోయింది. అతని పెదవులు వణుకుతున్నాయి. కెటిల్‌లో టీ పోసి మౌనంగా అందించాడు.

నేను టీ చప్పరిస్తూ ఒక సిగరెట్ వెలిగించాను. పొగ సుళ్లు తిరిగింది.

''దయ్యాలు కూడా పొగలాంటివే సార్, కనిపిస్తాయి కాని, ముట్టుకోలేం. వుందని చెప్పలేం, లేదని చెప్పలేం'' అన్నాడు వెంకటేష్.

''ఆ బంగళాకి వెళ్లి, నువ్వు చెప్పే పొగని చూడాలని వుంది'' అన్నాను టీ గ్లాస్ పక్కన పెడుతూ.

''నా మాట వినండి సార్. వెన్నెల రాత్రి తిరిగే ఆకారం బారినపడి ఒక్కరు కూడా బతకలేదు. వద్దు సార్'' అని వారించాడు వెంకటేష్.

నేను కొండవైపు అడుగులేశాను. అడవిలో దారంటూ వుండదు. దారి చేసుకుంటూ వెళ్లాలి. ఒక చేత్తో తుపాకీ, మొలలో బాకు, టార్చి వున్నాయి. వెన్నెల్లో టార్చి అవసరం రాకపోవచ్చు. అయినా తీసుకెళ్లాను.

నేను కొంతదూరం వెళ్లిన తరువాత ''వుండండి సార్, నేనూ వస్తాను. మిమ్మల్ని ఒంటరిగా పంపడం నాకిష్టం లేదు'' అంటూ వెంకటేష్ వచ్చాడు. అతని చేతిలో పొడుగాటి కత్తి వుంది. వెంట్రుకను కూడా చీల్చేసే పదునుంది దానికి.

ఇద్దరం నడక సాగించాం. మా అడుగుల శబ్దం 'సర్ సర్'మని వినిపిస్తూ వుంది. ఆ సవ్వడికి చిన్న చిన్న జంతువులు, పాములు, పొదల్లోకి దూరిపోతున్నాయి. కొండమీద బంగళా దూరంగా నిశ్చలంగా కనిపిస్తూ వుంది. ఆ కొండపైకి సన్నటి కాలిదారి ఒకప్పుడు వుందన్నదానికి గుర్తుగా పిచ్చిమొక్కలతో కూడిన చార కనిపిస్తూ వుంది.

బంగళా దగ్గరపడేకొద్దీ వాతావరణంలో ఏదో మార్పు కనిపిస్తూ వుంది. గాలి కూడా 'గుర్‌గుర్' మని అంటూ వుంది. వెన్నెల కూడా ఎవరికో భయపడుతున్నట్టు గుడ్డిగా మారింది. వున్నట్టుండి బంగళాలో ఏదో మెరుపు మెరిసింది.

వెంకటేష్ భయంతో ఒక్కక్షణం ఆగాడు. ''సార్ బంగళాలో ఎవరో వున్నట్టున్నారు'' అన్నాడు.

''వుంటే మరీ మంచిది. కాసేపు కాలక్షేపం'' అన్నాను నవ్వుతూ.

ఇద్దరం మెల్లిగా కొండ ఎక్కుతున్నాం. అడుగులు భారంగా పడుతున్నాయి. ఆయాసంతో శ్వాస పాము బుసలా మారింది.

తుపాకిని గట్టిగా పట్టుకుని కొండను ఎక్కసాగాను. బంగళా కొద్ది దూరంలోనే వుంది. అది వెన్నెల్లో శిథిల శిల్పంలా వుంది. ఏదో శాపానికి గురై పాలిపోయి రక్తం లేనట్టు వుంది. బంగళా ముందు పెద్ద గేటు. ఆవరణలో ఒకటి రెండు చెట్లున్నాయి. బంగళాని వెలిగిస్తున్నట్టు ఏదో మెరుపు మెరిసింది. ఆ మెరుపులో ఏదో ఆకారం కదిలినట్టనిపించింది. నాలో మెల్లిగా ధైర్యం జారుతోంది.

''సార్, ఒక్క నిముషం'' అని వెంకటేష్ నా చెయ్యి పట్టుకుని ఆపాడు.

ఏమిటన్నట్టు చూశాను.

''జాగ్రత్తగా వినండి'' అని తన శక్తులన్నీ చెవుల్లోకి కేంద్రీకరించాడు.

దూరంగా గుర్రపు డెక్కల శబ్దం వినిపిస్తోంది. ఆ శబ్దం మరింత దగ్గరవుతోంది. భూమి గుండెల మీద మోదుతున్నట్టుంది ఆ సవ్వడి.

''సార్, పారిపోదాం పదండి'' అని నా చెయ్యి లాగాడు వెంకటేష్.

''ధైర్యంగా వుండు. ఇక్కడ్నుంచి పారిపోవడం కూడా ప్రమాదమే'' అంటూ కొండను ఎక్కసాగాను.

వెంకటేష్ నా వెనుక వస్తున్నాడు. కాసేపటికి వెంకటేష్ అడుగుల చప్పుడు ఆగిపోయింది.

''వెంకటేష్'' అని వెనుదిరిగాను.

ఆశ్చర్యం! వెంకటేష్ కనిపించలేదు. భయపడి పారిపోయి వుంటాడు.

తుపాకిని గట్టిగా పట్టుకుని కొండను ఎక్కసాగాను. బంగళా కొద్ది దూరంలోనే వుంది. అది వెన్నెల్లో శిథిల శిల్పంలా వుంది. ఏదో శాపానికి గురై పాలిపోయి రక్తం లేనట్టు వుంది. బంగళా ముందు పెద్ద గేటు. ఆవరణలో ఒకటి రెండు చెట్లున్నాయి. బంగళాని వెలిగిస్తున్నట్టు ఏదో మెరుపు మెరిసింది. ఆ మెరుపులో ఏదో ఆకారం కదిలినట్టనిపించింది. నాలో మెల్లిగా ధైర్యం జారుతోంది.

ఇంతలో పెద్ద కేక బంగళాలోంచి వినిపించింది. ఆ కేక వెంకటేష్‌ది. నా వెనుకవస్తున్న వెంకటేష్ నాకంటే ముందుగా బంగళాలోకి ఎలా వెళ్లాడు. ఆశ్చర్యమేసింది. బంగళా వైపు పరిగెత్తాను. గుర్రంమీద ఒక ఆకారం నా ముందునుంచి వేగంగా వెళ్లింది. ఆ గుర్రం నల్లగా వుంది. ఆకారం అస్పష్టంగా వుంది.

అంత చలిగాలిలో కూడా నా నుదుటిపై చెమట పట్టింది.

''ఎవరది?'' అని అరిచాను.

ఆ ఆకారం తిరిగి చూసింది. గుర్రాన్ని వెనక్కి తిప్పింది. గుర్రపు అడుగులు నా గుండెల మీద పడుతున్నట్టుంది. కొంచెం దూరంలో ఆ ఆకారం గుర్రం దిగింది.

''ఎవరు నువ్వు?'' అని టార్చిని వేశాను. టార్చి వెలుగు జారుతూ వెళ్లి ఆ ఆకారంపై పడింది. నా గుండె ఒక్కక్షణం ఆగింది.

ఆ దృశ్యం చూసి నాకు ఒళ్లంతా చెమటపట్టింది. పెదవులు వణకసాగాయి. ఒంట్లోని రక్తమంతా ఎవరో లాగినట్టు, నవనాడులు స్తంభించినట్టు, కళ్లు మూతలు పడుతున్నట్టు అనిపించింది. బలవంతంగా కళ్లు తెరిచి చూశాను. ఆ ఆకారానికి తల లేదు. నావైపే కదులుతోంది. కేవలం మొండెం మాత్రం నావైపు వస్తూ వుంది.

వెంటనే తుపాకి తీసి గురిపెట్టాను. ట్రిగ్గర్‌పై వేలు నిలవడం లేదు. అతికష్టంమీద నొక్కాను. దిక్కులు పిక్కటిల్లేలా శబ్దమొచ్చింది. ఆ శబ్దానికి కొమ్మలమీద పక్షులు కీసరబాసరగా అరిచాయి. అడివంతా కీచుకీచుమంది.

ఏం జరిగిందో తెలుసుకునేలోగా బరువైన వస్తువేదో నామీద పడింది. విడిపించుకోవడానికి ప్రయత్నిస్తే వీలుకాలేదు.

నా మెడపై ఏవో దిగబడుతున్నాయి. అవి గోళ్లో, కోరలో తెలియడం లేదు. వెచ్చటి రక్తం ఒంటిమీద జారుతోంది. తరవాత ఏం జరిగిందో తెలియదు. ఎన్నాళ్లు అలా వుండిపోయానో తెలియదు. ఆ బంగళాలోనే నా స్థావరం. దాహంగా వుంది. రక్తం తాగి చాలా రోజులైంది. ఇటువైపు ఎవరూ రావడం లేదు.

★